# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 223 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శుక్రవారం 09 ఆగస్టు 2024


## బంగ్లాదేశ్ ఘర్షణల్లో 232 మంది మృతి




## రెజ్లింగ్‌కు వినేశ్ ఫొగాట్ గుడ్‌బై




# అమెరికాలో కొనసాగుతున్న సీఎం పర్యటన

- కాగ్నిజెంట్,చార్లెస్ స్క్వాబ్ తదితర సంస్థలకు స్వాగతం
- బిజీ బిజీగా గడుపుతున్న రేవంత్ రెడ్డి
- పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా ఒప్పందాలు
- డల్లాస్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం
- మహాత్ముడికి ఘనంగా నివాళులు






**హైదరాబాద్,ఆగస్టు 08(పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా అమెరికాలో వివిధ బహుళజాతి సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ నెల 3న అమెరికా వెళ్లిన సీఎం ఇప్పటి వరకు ఐదు రోజుల వ్యవధిలో 10 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. ఈ క్రమంలో టెక్సాస్ చేరుకున్న సిఎం బృందం డల్లాస్‌లో మహాత్ముడి విగ్రహం వద్ద నివాళి అర్పించింది. పూలమాలు వేసిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీదర్ బాబు, కోమటిరెడ్డిలు శ్రద్ధాంజలి ఘటించారు. ఇక ఒప్పందాల్లో భాగంగా కాగ్నిజెంట్ సంస్థ త్వరలో హైదరాబాద్ లో అతిపెద్ద క్యాంపస్ ను ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ క్యాంపస్ ఏర్పాటు అయితే 15 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. వాల్ష్ కార్రా హోల్డింగ్స్ సంస్థ వీ?హబ్ లో ఐదు మిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. తెలంగాణ స్టార్టప్?లలో 100 మిలియన్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొంది. అదే విధంగా ఆర్సీసియం సంస్థతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ ద్వారా దాదాపు 500 హై ఎండ్ టెక్ ఉద్యోగాలు లభిస్తాయి.స్వచ్ఛ్ బయో సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా ఐదు వందల మందికి కొలువులు రానున్నాయి. మరో సంస్థ ట్రైజిన్ టెక్నాలజీస్ హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవెలప్మెంట్, డెలివరీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ


వివరాలు 2లో


## ఎస్‌బీఐ ఛైర్మన్‌గా తెలంగాణ బిడ్డ ఎంపిక కావడం హర్షణీయం : వినోద్ కుమార్



**హైదరాబాద్,ఆగస్టు08(పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 27వ ఛైర్మన్‌గా తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల జిల్లా పెద్దపోతులపాడు గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాసులు శెట్టి నియామకం కావడం పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. చల్ల శ్రీనివాసులు శెట్టి ఒక మారుమూల గ్రామంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం విద్యనభ్యసించి, ఇప్పుడు ఎస్‌బీఐ ఛైర్మన్‌గా నియామకం అయ్యే స్థాయికి ఎదగడం గొప్ప పరిణామమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్‌బీఐ ఛైర్మన్‌గా ఇన్నేళ్ల కాలంలో తెలుగు వాళ్ళు ఎవరు నియామకం కాలేదని, ఇప్పుడు శ్రీనివాసులు శెట్టి నియామకం కావడం తెలంగాణ ప్రాంతానికి గొప్ప విశేషమని వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రాంతం నుంచి ఎస్‌బీఐ బ్యాంకు ఛైర్మన్‌గా నియామకం అయిన శ్రీనివాసులు శెట్టిని తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సన్మానించాలని వినోద్ కుమార్ కోరారు.

# స్పీకర్ హక్కులను హరిస్తున్నారు

- లోక్‌సభలో అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యలు
- ధీటుగా తిప్పికొట్టిన హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ,ఆగస్టు08(పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ పార్లమెంట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హక్కులను కాలరాస్తున్నారని, ఆయన కోసం ప్రతిపక్షాలు పోరాడాల్సి వస్తోందని ఆరోపించారు. వక్ఫ్ బిల్లు పై చర్చ సందర్భంగా అఖిలేష్ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మీ హక్కులు, మా హక్కులను హరించి వేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి మీరే న్యాయమూర్తి. కానీ మీ హక్కులు హరించివేస్తున్నారని నేను విన్నాను. మీ కోసం మేము పోరాడాలని అన్నారు. అఖిలేశ్ యాదవ్ చేసిన ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా కౌంటర్లు ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు స్పీకర్‌ను అవమానించడమేనని, స్పీకర్ హక్కులు ప్రతిపక్షానికి చెందినవి కావని ఆయన వ్యాఖ్యానించారు. స్పీకర్ హక్కులు సభ మొత్తానికి చెందుతాయని, ఈ విధంగా మాట్లాడడం సరికాదని అన్నారు. స్పీకర్ హక్కుల పరిరక్షించేది తమరు కాదని అమిత్ షా సెటైర్లు వేశారు. కాగా ఈ వ్యాఖ్యలపై స్పీకర్ ఓం బిర్లా కూడా స్పందించారు. తనపైనా, సభలోని ఇతర సభ్యులు ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, తాను ఇదే కోరుకుంటున్నానని అన్నారు. స్పీకర్ స్థానంపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయకూడదని వ్యాఖ్యానించారు.ఇండియా కూటమి పక్షాల నిరసన మధ్య కేంద్రప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును లోక్‌సభలో మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజం మెచ్చుకునేదిగా ఉందన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సరిగ్గా రూపొందించ లేదన్నారు. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఏ అధికరణకు వ్యతిరేకంగా లేదన్నారు. రాజకీయ కారణాలతో బిల్లు తీసుకొచ్చారని విపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కిరణ్ రిజిజు సభలో స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో న్యాయం అందిరికీ ఒకేలా ఉండాలన్నారు. మతాలవారీ న్యాయం ఉండదన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్ : భట్టి విక్రమార్క



**హైదరాబాద్,ఆగస్టు08(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ మహా నగరంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్‌తో పాటు పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. సమావేశం ముగిసిన అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.ఫార్మా, బయోటెక్, ఇతర సర్వీస్ రంగాల్లో హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి మల్టీ నేషనల్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ నగరంలో వినియోగదారులందరికీ నాణ్యతతో కూడిన విద్యుత్‌ను సరఫరా చేయాలని


వివరాలు 2లో


## లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు08(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం నేడు లోక్ సభలో వక్ఫ్(సవరణ) బిల్లును నిరసనల మధ్య ప్రవేశపెట్టింది. ఈ బిల్లు 1995 చట్టంలో గణనీయమైన మార్పులకు తావిచ్చింది. వక్ఫ్ బోర్డులో మహిళలను చేర్చింది. వక్ఫ్ ఆస్తి ప్రకటించడానికి ముందు భూమి వెరిఫికేషన్ తప్పనిసరి చేసింది. కాగా ముస్లిం పర్సనల్ లా బోర్డ్(ఏఐఎంపిఎల్ బి) దీనిని సమ్మతించబోమని ప్రకటించింది. 'ఇండియా' కూటమికి చెందిన పార్టీలు కూడా వక్ఫ్ చట్టంలో మార్పులను వ్యతిరేకించాయి.





## కేజ్రీవాల్ కస్టడీ ఆగస్టు 20 వరకు పొడిగింపు

**న్యూఢిల్లీ,ఆగస్టు08(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీని 20 వరకు ఢిల్లీ కోర్టు గురువారం పొడిగించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరుపరచగా ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా కస్టడీని పొడిగించారు. ఈ కేసులో కేజ్రీవాల్‌పై సిబిఐ దాఖలు చేసిన అదనపు చార్జిషీట్‌ను ఆగస్టు 12న కోర్టు పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. జూన్ 26న తీహార్ జైలులో కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టు చేసింది. ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నమోదు చేసిన మనీ లాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్ అరెస్టయి తీహార్ జైలులో ఉన్నారు.

## జపాన్‌లో భారీ భూకంపం.. సునామీ హెచ్చరిక జారీ




**జపాన్,ఆగస్టు08(పిసిడబ్ల్యూ న్యూస్):** జపాన్‌లోని దక్షిణ తీర ప్రాంతంలో క్యూషు ద్వీపం సమీపంలో గురువారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 7.1 గా నమోదైందని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. 30 కి.మీ లోతులో భూకంప కేంద్రం నమోదు కావడంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. క్యూషు ద్వీపం లోని నిచినాన్, మియాజాకి సమీపంలోని కొన్ని ప్రాంతాలపై భూకంపం ప్రభావం తీవ్రంగా కనిపించింది.సముద్ర అలలు 1.6 అడుగుల ఎత్తులో ఎగసిపడినట్లు చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ వెల్లడించారు. క్యూషు, షికోకు ప్రాంతం లోని న్యూక్లియర్ రియాక్టర్లు సురక్షితంగానే ఉన్నాయని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ వెల్లడించింది. 2011లో భూకంపంతోపాటు సునామీ సంభవించి ఫుకుషిమా అణుకేంద్రం దెబ్బతింది. అప్పటి నుంచి ఎప్పుడైనా ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు ఈ న్యూక్లియర్ ప్లాంట్స్ భద్రత గురించి ఆందోళన చెందడం పరిపాటిగా వస్తోంది. ఈ ఏడాది మొదటి రోజే జపాన్‌లో భూకంపం సంభవించి 200 మందికి పైగా మృతి చెందిన సంగతి తెలిసిందే.

## పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి....



## పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి....



**హైదరాబాద్, ఆగస్టు 08(పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు బుద్ధదేవ్ భట్టాచార్య, మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంతాపం వ్యక్తం చేశారు. బుద్ధదేవ్ పదకొండేళ్ల పాటు ముఖ్యమంత్రిగా, అయిదున్నర దశాబ్దాలు ప్రజా జీవితంలో బెంగాల్ కు సేవలు అందించారని, నీతినిజాయితీలకు నిలువుటద్దంగా నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు.బుద్ధదేవ్ భట్టాచార్య కుటుంబ సభ్యులు, సీపీఎం శ్రేణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుభూతి తెలియజేశారు.

## మంత్రి పొంగులేటికి తృటిలో తప్పిన ప్రమాదం




**వైరా,8(పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లా,సత్తుపల్లి వెళ్తుండగా వైరా బ్రిడ్జి దగ్గర ఈ ఘటన జరిగింది.పోలీసులు, భద్రత సిబ్బంది అప్రమత్తం అయ్యారు. మంత్రి పొంగులేటిని మరో వాహనంలో పంపించారు.మంత్రి పొంగులేటి. ప్రయాణిస్తున్న కారుకు పంక్చర్మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయాణించే వాహనానికి వైరాకు సమీపంలో పంక్చర్ అయింది.హైలెవెల్ వంతెన దిగిన తర్వాత జాతీయ ప్రధాన రహదారిపై పొంగులేటి. ప్రయాణిస్తున్న వాహనం. వెనుక భాగంలోని ఎడమ టైరు పంక్చర్ కాగా అప్రమత్తమై కారును వెంటనే నిలిపివేశాడు. దీంతో పొంగులేటి కాన్వాయ్ రహదారిపై కొద్దిసేపు నిలిచిపోయి ంది. అనంతరం వేరే వాహనంలో పొంగులేటి వెళ్లిపోయారు.

## అమెరికాలో కొనసాగుతున్న సీఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు ద్వారా దాదాపు 1000 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. హెచ్‌సీఏ హెల్త్ కేర్ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్ విస్తరించేందుకు అంగీకారం తెలిపింది. గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే ఏడాది వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు కార్నింగ్ సంస్థ వెల్లడించింది. వీవీంట్ పార్మా 400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్టు తెలిపింది. ఈ సంస్థ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. చా÷–లగ్గ÷స్ స్క్వాబ్ హైదరాబాద్ లో భారతదేశంలోనే మొదటి టెక్నాలజీ డెవెలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు ఇవాళ ప్రకటించింది. ఈ సంస్థ ఇండియాలో ఎంచుకున్న మొట్టమొదటి నగరం హైదరాబాద్ కావడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం అయ్యేందుకు వరల్డ్ బ్యాంకు సంసిద్ధంతను ప్రకటించింది.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్ : భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించినట్లు చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారుల సేవల కోసం ఏర్పాటు చేసిన 1912 హెల్ప్ లైన్‌కు విస్తృత ప్రచారం కల్పించనున్నట్లు తెలిపారు. 108 తరహాలో విద్యుత్ సంస్థ హెల్ప్ లైన్ సేవలను విస్తృతం చేస్తామన్నారు. గాలి పీల్చుకోవడం ఒక నిమిషం ఆగిపోతే ఎంత ప్రమాదమో విద్యుత్తు స్తంభిస్తే అంతే ప్రమాదంగా ప్రజలు భావిస్తున్నారని.. మారిన కాలానికి అనుగుణంగా విద్యుత్ సిబ్బంది సేవలు పెరగాలని డిప్యూటీ సీఎం సూచించారు.విద్యుత్ శాఖ సేవా దృక్పథంతో పనిచేస్తుంది.. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పని చేస్తున్నామనే భావన ఉద్యోగుల్లో ఉండాలి. ఆ భావన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మాకు బేషజాలు లేవు.. ఎంత చిన్నవారు సమస్యలు చెప్పిన వినడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పదోన్నతులు బదిలీలకు సంబంధించిన కార్యాచరణ వెంటనే చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించామని భట్టి విక్రమార్క తెలిపారు.



# బాగ్ లింగంపల్లిలోని తెలంగాణ బాలోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క...

**హైదరాబాద్, ఆగస్టు08(పిసి డబ్ల్యూ న్యూస్):** దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దబడుతుంది అటువంటి ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నంత మాత్రాన నామూషీగా ఫీల్ కావలసిన అవసరం లేదు ప్రభుత్వ పాఠశాల పిల్లలు ప్రతిభ గల పిడుగులుప్రభుత్వ విద్య బలోపేతం కోసం మా ప్రభుత్వం పని చేస్తోంది ప్రభుత్వ విద్య పటిష్టతే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారుఅమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేశాము డీఎస్సీ పరీక్ష నిర్వహించాం, టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చాం ఇరవై ఐదు ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నాం ప్రభుత్వ పాఠశాలల్లో లోపాలుంటే మా దృష్టికి తీసుకురండి సమస్యలుంటే పోరాడి సాధించుకోవాలి టీచర్లు సైతం నిత్య విద్యార్థుల వలె అధ్యయనం చేయాలి టీచర్లు వృత్తి ధర్మాన్ని పాటించాలి తమ



పిల్లలకు దీటుగా సర్కారీ బడి పిల్లలను తీర్చిదిద్దాలినేనూ ప్రభుత్వ బడిలోనే చదువుకున్న నన్ను చూసి మా టీచర్లు సంతోష పడతారు విద్యార్థి ఎదుగుదల టీచర్ల కే సాధ్యండ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలి రిచ్ కల్చర్ పేరుతో తప్పుడు మార్గాలు పట్టొద్దు సమాజం కోసం పరితపించే గుణాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలి




తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టుకునేలాగా విద్యార్థులు కష్టపడాలి క్షణిక ఆనందం కోసం జీవితాలను పాడు చేసుకోవద్దు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన మంత్రి సీతక్కడ్రగ్స్ రహిత సమాజం నిర్మిస్తాం అని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించిన మంత్రి సీతక్క...

# బంగ్లాదేశ్ లో నిరవధికంగా మూతపడిన భారత వీసా సెంటర్లు

- ఇంకా కొనసాగుతున్న అనిశ్చితి

**న్యూఢిల్లీ,ఆగస్టు08(పిసి డబ్ల్యూ న్యూస్):** బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వం నేడు ఏర్పాటు కానున్నది. కాగా ఈ నేపథ్యంలో భారత వీసా అప్లికేషన్ సెంటర్లను నిరవధికంగా మూసేస్తున్నట్లు ప్రకటించారు. అక్కడ కొన్ని వారాలుగా జరుగుతున్న విద్యార్థుల నిరసనకు ఆ దేశ ప్రధాని షేఖ్ హసీనా దేశం వదిలి పారిపోవలసి వచ్చింది. ఆమె ప్రస్తుతం ఇండియాలో ఆశ్రయం పొందారు.నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాదేశ్ గురువారం కొత్త తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. కొత్త ప్రభుత్వంతో అధ్యక్షుడు మహమ్మద్



షహబుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.ఈరోజు రాత్రి 8 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్–ఉజ్–జమాన్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఢాకా ట్రిబ్యూన్ ప్రకారం, డాక్టర్ యూనస్ మధ్యాహ్నం 2:10 గంటలకు బంగ్లాదేశ్‌కు చేరుకుంటారని, 400 మందికి ఏర్పాట్లు చేశామని జమాన్ చెప్పారు. డాక్టర్ యూనస్ ప్రస్తుతం పారిస్‌లో ఉన్నారు, అక్కడ ఆయన వైద్య చికిత్స పొందుతున్నారు. మధ్యంతర ప్రభుత్వం యొక్క పరిమాణం గురించి, జమాన్ ఇలా తెలిపారు "ప్రారంభంలో ప్రభుత్వం దాదాపు 15 మంది సభ్యులను కలిగి ఉండవచ్చని నేను అనుకుంటున్నాను. అయితే, ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు దానికి జోడించబడవచ్చు".

# కాంగ్రెస్ హయాంలో పంచాయతీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి : హరీశ్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు08(పిసి డబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని బిఆర్ఎస్ ఎంఎల్ఎ, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పారిశుధ్య నిర్వహణ కష్టంగా మారిందని తాము చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉలిక్కి పడుతుందని ఆక్షేపించారు. తాము పదేపదే అబద్ధం చెబుతున్నామని మంత్రి సీతక్క అంటున్నారని, అసలు ఏది అబద్ధం..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం 9వ నెలలోకి అడుగుపెడుతున్నా గ్రామ పంచాయతీలకు ఇప్పటికి 9 పైసలు కూడా చెల్లించలేదనేది అబద్ధమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రం నుంచి ఉపాధి హామీ, హెల్త్ మిషన్ వంటి పథకాల కింద వచ్చిన రూ.2,100 కోట్ల నిధులను గ్రామాలకు ఇవ్వకుండా దారి మళ్లించింది అబద్ధమా..? అని అడిగారు. 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ. 500 కోట్ల రూపాయలు నిధులు గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా ఆపింది అబద్ధమా..? అని ప్రశ్నించారు.గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధం ఆటకెక్కడం అబద్ధమా..?..గ్రామాల్లో పారిశుద్ధ లోపంతో డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలడం అబద్ధమా..?..8 నెలలుగా



జెడ్‌పిటిసి, ఎంపిటిసిలను గౌరవ వేతనం ఇవ్వకపోవడం అబద్ధమా..? అని నిలదీశారు.మాజీ గ్రామ సర్పంచులు పెండింగ్ బిల్లుల కోసం ఛలో సచివాలయం పిలుపునిస్తే వారిని పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలకు నెలనెలా రూ. 275 కోట్లు, సంవత్సరానికి రూ. 3,300 కోట్ల నిధులు విడుదల చేసింది నిజం కాదా..? అని మంత్రి సీతక్కను అడిగారు. ఈ ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా సమస్యలు పరిష్కరించకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సరికాదని పేర్కొన్నారు. ఈ ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నది పచ్చి నిజం అని, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని హరీశ్ రావు కోరారు.

# రెజ్లింగ్‌కు వినేశ్ ఫొగాట్ గుడ్‌బై

**పారిస్,ఆగస్టు08(పిసి డబ్ల్యూ న్యూస్):** భారత దిగ్గజ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఆటకు రిటైర్మెంట్ ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్ మహిళల 50 కిలో ఫ్రిస్టయిల్ రెజ్లింగ్ విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్‌పై నిర్వాహకులు అనూహ్య వేటు వేసిన విషయం తెలిసిందే. 100 గ్రాముల బరువు పెరిగిందనే కారణంతో ఒలింపిక్ కమిటీ వినేశ్‌ను అనర్హురాలిగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో వినేశ్‌తో పాటు కోట్లాది మంది భారతీయుల గుండె పగిలింది. అనర్హత వేటు పడడంతో వినేశ్ సంచలన నిర్ణయం తీసుకుంది. రెజ్లింగ్ నుంచి తప్పుకుంటున్నట్టు ఎక్స్‌లో పోస్టు చేసింది. ఈ సందర్భంగా వినేశ్ ట్విటర్‌లో భావోద్వేగా సందేశాన్ని పెట్టింది. తల్లిలాంటి కుస్తీ నా మీద గెలిచింది. నేను ఓడిపోయాను. నన్ను క్షమించడండి. మీ కల, నా ధైర్యం విచ్ఛిన్నమయ్యాయి. ఇలాంటి స్థితిలో ఇకపై పోరాడే శక్తి కానీ, బలం కానీ నాకు లేదు. కష్టకాలంలో ఎల్లప్పుడూ తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి సదా రుణపడి ఉంటా అని వినేశ్ తన సందేశంలో పేర్కొంది.పారిస్ ఒలింపిక్స్‌లో వినేశ్ అసాధారణ ప్రతిభతో ఫైనల్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. బుధవారం ఆమె 50 కిలోల విభాగంలో స్వర్ణం కోసం పోటీ పడాల్సి ఉంది. అయితే ఫైనల్స్‌కు కొద్ది గంటల ముందు బరువు అధికంగా ఉందనే కారణంతో నిర్వాహకులు వినేశ్‌పై అనర్హత వేటు వేశారు. దీంతో స్వర్ణం గెలుస్తుందని భావించిన వినేశ్ అనూహ్యంగా ఒలింపిక్స్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఇక చేతిదాకా వచ్చిన పతకం చేజారడంతో వినేశ్ పూర్తిగా నిరసించి పోయింది. చివరికి తాను ఎంతో ఇష్టపడే రెజ్లింగ్ నుంచి తప్పుకోవాలనే కఠిన నిర్ణయం తీసుకుంది. వినేశ్ తీసుకున్న నిర్ణయంతో కోట్లాది మంది అభిమానులు మనో వేదనకు గురయ్యారు. వినేశ్ తన నిర్ణయాన్ని మార్చుకుని రానున్న ఒలింపిక్స్‌కు సిద్ధం కావాలని వారు కోరుకుంటున్నారు.



# బంగ్లాదేశ్ ఘర్షణల్లో 232 మంది మృతి



**బంగ్లాదేశ్,ఆగస్టు08(పిసి డబ్ల్యూ న్యూస్):** షేక్ హసీనా ప్రభుత్వ పతనానంతరం సోమవారం నుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న హింసాకాండ, అల్లర్లలో 232 మంది హత్యకు గురైనట్లు గురువారం పత్రికా వార్తలు తెలిపాయి. జులై రెండవ వారంలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ప్రారంభమైన నిరసనలలో మరణించిన వారితో కలుపుకుంటే ఇప్పటి వరకు 560 మంది పౌరులు మరణించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో ప్రధాని పదవికి రాజీనామా చేసి షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారు. బుధవారం 21 మంది హత్యకు గురికాగా మంగళవారం 232 మంది మరణించారు. మంగళవారం కషింపూర్ హైసెక్యూరిటీ కారాగారం నుంచి 209 మంది ఖైదీలు పరారయ్యారు.పారి పోతున్న ఖైదీలను పట్టుకునే క్రమంలో కారాగార భద్రతా సిబ్బంది జరిపిన కాల్పులలో ముగ్గురు తీవ్రవాదులతోసహా ఆరుగురు మరణించారు. భద్రతా సిబ్బందిపై దాడులు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో విధులలో చేరడానికి పోలీసులు నిరాకరిస్తున్నారు. దీంతో పోలీసు సిబ్బంది విధులలో చేరేందుకు వీలుగా ప్రజలు సహకరించాలని పోలీసు ప్రధాన కార్యాలయం విజ్ఞప్తి చేసింది. గత మూడు రోజులుగా రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు ఎవరూ కనిపించడం లేదు. దీంతో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తామే ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. ఇలా ఉండగా దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నించిన ఆవామీ లీగ్‌కు చెందిన ఇద్దరు నాయకులను చువదంగలోని దర్శన ఐసిపి చెక్ పోస్టు వద్ద బార్డర్ గార్డ్ బంగ్లాదేశ్(సిసిబి) బుధవారం అదుపులోకి తీసుకుంది. భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన వారిద్దరినీ అదుపులోకి తీసుకున్న ప్రశ్నిస్తున్నారు.

## తెలంగాణలోని రామకృష్ణ సేవా సమితులన్నీ హైదరాబాద్ రామకృష్ణ మఠ్ యొక్క అంతర్భాగమే..

**● రామకృష్ణ మఠ్ స్వామీజీ శ్రీ శితికంఠానంద మహారాజ్**







**హనుమకొండ, ఆగస్టు 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ శ్రీరామకృష్ణ సేవా మందిర్ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి, హైదరాబాద్ రామకృష్ణ మఠ్ స్వామీజీ శ్రీ శితికంఠానంద మహారాజ్ ఆధ్వర్యంలో గురువారం ధ్యానమందిరం యొక్క డిజైనర్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, నిజామాబాద్ సేవాసమితి ఇంజనీర్ సాయిబాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రామకృష్ణ మఠ్ స్వామీజీ శ్రీ శితికంఠానంద మహారాజ్, హనుమకొండ శ్రీరామకృష్ణ సేవా మందిర్ నిర్మాణ పనులను, ధ్యాన మందిరాన్ని సందర్శించి పర్యవేక్షించారు. ముందుగా ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. మందిర నిర్మాణం త్వరితగతిన సాగుతున్నందుకు అభినందించారు. భగవత్స్వరూపులు శ్రీ రామకృష్ణ పూజ, ధ్యానమందిరము, ఎలివేషన్ తీరుతెన్నుల గురించి చర్చ చేసారు. అనంతరం శ్రీ శితికంఠానంద మహారాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని శ్రీ రామకృష్ణ సేవా సమితులన్నీ హైదరాబాద్ రామకృష్ణ మఠ్ యొక్క శాఖలనీ, యువత వ్యక్తిత్వ వికాసం కొరకు, స్వామి వివేకానంద భావజాలాన్ని వ్యాప్తి చేయుటకు మరియు భవిష్యత్ తరాలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తాయన్నారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట పట్టణాల మధ్యన అద్భుతమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లు తుందన్నారు. సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. సంవత్సర కాలంలోనే నాలుగు ఫ్లోర్ల మందిరనిర్మాణం లక్ష్యంగా పెట్టుకొని స్లాబులు పూర్తవడం జరిగిందని, ఈ నిర్మాణానికి విశేషంగా విరాళాలు ఇచ్చిన దాతలు, ధర్మకర్తలందరికీ కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈరోజు గురువారం స్వామిజీ సమక్షంలో రూ.లక్ష రూపాయలిచ్చిన దాత, విశిష్ట ధర్మకర్త మాతాజీ పడిదల అనిత కి స్వామీజీతో హైదరాబాద్ నుండి 50 వేల రూపాయల విరాళం పంపించిన ఆదర్శ ధర్మకర్త అనంత లక్ష్మి లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి కార్య నిర్వాహక బాధ్యులు జినుగు విష్ణువర్ధన్ రెడ్డి, కె. శ్రీనివాస స్వామి, కె.వి.రావు, మూల తిరుపతి రెడ్డి, కే. సూర్య, ప్రభాకర్ యాదవ్, మాతాజీలు సరోజన, అంజనీ దేవి, నేటి ధర్మకర్త పడిదల అనిత, బోయినపల్లి పార్వతీ దేవి, లక్ష్మి రావు, మూల లక్ష్మీదేవి, వీణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే

**● అబివృద్ధి పనులపై సమీక్ష సమావేశం**



**పరకాల, ఆగస్టు 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను గుర్తించి, వెంటనే పూర్తి చేయాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ మరియు ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు తన దృష్టికి తీసుకురావాలని, గ్రామాలలోనీ సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయిస్తానని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. నూతనంగా మంజూరైన పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పనుల ప్రగతిని వేగవంతం చేసి రోడ్లు మరియు భవనాలను నాణ్యతగా నిర్మించాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న రహదారులు, మంచినీటి, పైపులైన్ల పనుల పురోగతిని ఎంఎల్ఏ అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసికొని నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామాలలో కొత్తగా ప్రతిపాదించిన పనుల నిర్మాణాలకు అంచనా వ్యయాన్ని సిద్ధం చేయాలన్నారు. అంతే కాకుండా పనుల చేపడుతున్న సమయంలో ప్రజలకు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## శాంతినగర్ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి సిపిఐ, ఎంఎల్ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ వినతి



**చిట్యాల, ఆగస్టు 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని కైలాపూర్ గ్రామపంచాయతీ ఆమ్లెట్ విలేజ్ శాంతినగర్ చిట్యాల కు ఐదు కిలోమీటర్లు ఉన్నది ఇక్కడ ప్రాథమిక పాఠశాల లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అలాగే ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని అంగన్వాడి సెంటర్ ఉన్నప్పటికీ పర్మనెంట్ బిల్డింగ్ లేక కిరాయి రూపంలో కొనసాగుతుంది కావున పర్మనెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేస్తూ సీజనల్ వ్యాధులు అరికట్టడం కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని భూపాలపల్లిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు వినతిపత్రం సమర్పించారు ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి పర్లపెల్లి శ్రీకాంత్ సిపిఐ ఎంఎల్ మండల నాయకుడు బోడ అరేందర్ తుమ్మల రాంబాబు జెట్టి రమేష్ బోడసారంగం పర్లపెల్లి రవి పాల్గొన్నారు

## సర్పంచ్ కట్కూరి స్రవంతి -దేవేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**పరకాల, ఆగస్టు 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆదేశాలతోనాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌరు రవిందర్ రెడ్డి తేదీ 29-07-2024 రోజున అకాల మరణం చెందారని చింతిస్తూ నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. (పెద్ద కర్మ) పదకొండోరోజు సందర్భంగా నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ కులు సుమారు ?42000/- రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కట్కూరి ఆదిరెడ్డి, కోసరి రాజు, ఎలమంచ కృష్ణారెడ్డి, బొజ్జం తిరుపతి, మాచవేన రాజు, దాసరి బిక్షపతి, కొమ్మిడి లింగారెడ్డి, నేరెల్ల రాజు, ఆనందం, కొమ్మిడి ఎల్లారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ దేశానికే తెలంగాణ రోల్ మోడల్: భూపాలపల్లి ఎమ్మెల్యే





**మొగుళ్ళపల్లి, ఆగస్టు 8(పిసిడబ్ల్యూ న్యూస్):** మొగుళ్లపల్లి మండలంరైతు రుణమాఫీ దేశానికే మన తెలంగాణ రాష్ట్రం ఒక రూల్ మోడల్ అని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు గురువారం భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్ళపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండలంలోని ఆకినపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను ప్రారంభించారు. అనంతరం పెద్దకోమటిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాలను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ములకలపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్ లను అందజేశారు. అనంతరం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. అనంతరం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పిఎసిఎస్ గోదామును మరియు కార్యాలయాన్ని రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఇస్సిపేట గ్రామంలో పిఎసిఎస్ గోదామును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసిందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు ఊబిలోకి నెట్టిందని అన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశాడని ఆరోపించారు. కష్టకాలంలో ఉండి కూడా సీఎం రేవంత్ రెడ్డి పైసా పైసా పోగేసి రైతు రుణమాఫీ చేయడానికి అహర్నిశలు కష్టపడి పని చేశారని అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ఐదు రోజులపాటు ప్రజలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు ఛైర్మెన్ రవీందర్ రావు తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని అక్కడ కొద్దిసేపు చీపురు చేతపట్టి రోడ్డుపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలని అన్నారు. పచ్చదనం పరిశుభ్రత తో గ్రామాలు విరాజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ అన్ని కార్యక్రమాలలో మొగుళ్ళపల్లి మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాలు అధికంగా కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**● మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**



**పరకాల, ఆగస్టు 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా.. గ్రామం మలకపేట గ్రామంలో మండల వైద్యధికారి డాక్టర్ స్వాతి మరియు వివిధ శాఖ ల అధికారులు సిబ్బందితో కలిసి ఊరంతా తిరుగుతూ నీరు నిలిచి వున్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. అలాగే జ్వరాలతో ఇంట్లో ఉన్న ప్రజలకు ట్రీట్మెంట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బండారి సుమలత, హెల్త్ సూపర్ వైజర్, ఏ.యన్.యం, ఆశా, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన మీటింగ్ లో సీసనల్ వ్యాధులపై ముఖ్యంగా డెంగీ మరియు మలేరియా మరియు డాఏరియా పై ప్రజలు అప్రమతంగా వుండాలని కోరారు. దోమలు కుట్టకుండా పెరగకుండ తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా కోరారు.. ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యం లోపాలు లేకుండ ఎప్పటికప్పుడు మొర్రెను క్లీన్ చేయడం నీరు నిలువ ఉంటే తీసివేయడం చేయాలని సూచించారు... ప్రజలు భాగస్వామ్యం తో ఏదయినా సాధ్యమే అన్నారు... పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత ప్రజలు పాటించాలని కోరారు.



## హసన్‌పర్తి మండల మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షునిగా సందెల రాజు





**హసన్‌పర్తి, ఆగస్టు 8(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంఎస్పి పార్టీ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎంఎస్పి సీనియర్ నాయకులు ఆరెపల్లి ప్రవీణ్ మాదిగ మరియు ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి ఆధ్వర్యంలో ఎంజెఎఫ్ మాదిగ జర్నలిస్టుల ఫోరం హసన్ పర్తి మండల కమిటీని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా (ఎంజెఎఫ్) హాసన్ పర్తి మండల మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షునిగా సందెల రాజు ను నియమించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా రేణుకుంట్ల దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా రామంచ మధుకర్, సహాయ కార్యదర్శిగా పోడెపాక శ్రీకాంత్, కోశాధికారిగా బోక్కరాజు, మరియు గౌరవ అధ్యక్షులుగా సింగారపు బాబు, సలహాదారులుగా రాజారపు బిక్షపతి. మరియు కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## శంభుని గుడిలో కళ్యాణ మండపం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపండి

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖిలా వరంగల్ లోనిశతాబ్దాల చరిత్రగల నిరాదరణకు గురైన ఆధ్యాత్మికతకు సాక్షులుగా నిలిచే దేవాలయాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామనిరాష్ట్ర దేవదాయ, రెవెన్యూ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి శైలజ రామయ్యర్ అన్నారు. గురువారం ఆమె రాష్ట్ర దేవదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులతో కలసి వరంగల్ కోటలోని మండలమ్మ గుడి, నేల శంభుని గుడి, త్రికుటాలయాలను పరిశీలించారు. శంభుని గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పరిసరాలను పరిశీలించారు. దేవాలయంలో కళ్యాణ మండపం ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు పంపించాలన్నారు. హనుమకొండలోని హరిత కాకతీయ హొటల్లో కమిషనర్ హనుమంతరావు, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య డాక్టర్ సత్య శారద, జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ వరంగల్ కోట లోని శిథిలావస్థలో ఉన్న గుళ్లను పునరుద్ధరణ చేయుటకు సాధ్యసాధ్యులపై కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ, సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యుల వరంగల్ కోటలోని కాకతీయుల కాలం నాటి గుళ్లను భక్తులు దర్శనం చేసుకునేలా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన మేరకు ఖిలా వరంగల్ కోటలోని దేవాలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. కేంద్ర పురావస్తు శాఖకు సంబంధించిన 14 గుళ్ళు, ఒక రాష్ట్ర పురావస్తు శాఖ కు సంబంధించిన దేవాలయం ఉందని అధికారులు తెలిపారు. వరంగల్ కోటలో ఉన్నగుళ్ల ఆనవాళ్లు, ఆధారాలు సేకరించుటకు గాను పురావస్తు, దక్షిణ తెలంగాణకు సంబంధించిన ప్రముఖ చరిత్రకారులు, నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి దేవాలయాల పునరుద్ధరణ అభివృద్ధి పనులు, ఆయా దేవాలయాలలో నిబంధన మేరకు దేవతమూర్తులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏ ఎస్ ఐ. డిఈ చంద్రకాంత్, ఏ ఈ కృష్ణ చైతన్య, జే సి ఏ మల్లేశం, రాష్ట్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, ఇంటెక్ కో కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు, దేవాదాయ శాఖ సహయా కమిషనర్ సునీతసంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. వరంగల్ మహానగరంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి శైలజ శైలజ రామయ్య కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లకు ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు పూర్ణకుంభం మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వారు మొక్కలను నాటారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం నిర్వహించి వారికి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదాలు అందజేశారు.



## చిన్నారిపై వీధి కుక్క దాడి...





**కరీంనగర్, ఆగస్టు08(పిసిడబ్ల్యూ న్యూస్):** బుధవారము, సాయంత్రం శాతవాహన యూనివర్సిటీ సమీపంలో రోడ్డుపై ఆడుకు ంటున్న 18 నెలల చిన్నారిపై వీధికుక్క దాడి చేసి గాయప ర్చింది. స్థానికుల కథనం ప్రకారం...విద్యానగర్లో నివాసం ఉంటున్న పద్మ, వినోద్ దంపతులకు ఇద్దరు కుమారులు ఇద్దరు బుధవారం ఆడుకుంటుండగా వీధికుక్క చిన్న కుమారుడు హరినందన్పై దాడి చేయడంతో తలపై తీవ్ర గాయమైంది కుటుంబ సభ్యులు వెంటనే స్పందించడంతో ప్రాణాపాయం తప్పింది. చిన్నారిని కరీంనగర్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో అడ్మిట్ చేయించారు అతనికి వారు చికిత్స అందిస్తున్నారు. కుక్క దాడి చేసిన దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదు కాగా సామాజిక మాధ్యమంలో వైరల్గా మారాయి.

## గర్శకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు



**గంగాధర, ఆగస్టు 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో గర్శకుర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మిట్టపెల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక సరస్వతి హైస్కూల్ విద్యార్థులకు క్విట్ ఇండియా మూవ్ మెంట్ అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఇట్టి పోటీలలో దూస అపూర్వ ప్రథమ బహుమతి,ద్యావణపెల్లి చందన ద్వితీయ బహుమతి సాధించారని నిర్వాహకులు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ అన్నల్ దాస్ శ్రీనివాస్,కోశాధికారి లయన్ కముటం అనిల్,సంయుక్త కార్యదర్శి లయన్ తడిగొప్పుల రమేశ్,ఉపాధ్యక్షులు లయన్ కొలిపాక రమేశ్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు విరాళాలు సేకరణ: సీపీఎం...



**వరంగల్ రూరల్, ఆగస్టు 08(పిసిడబ్ల్యూ న్యూస్):** కేరళలోని నష్టపోయిన వాయనాడ్ వరద బాధితులకు విరాళాలు సేకరిస్తున్న సిపిఎం పార్టీ కాశిబుగ్గ ఏరియా నాయకులు ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ ఏరియా నాయకులు మోసంగి వెంకన్న, దామర రమేష్, అక్మల్ పాషా, గన్నేరుల ప్రభాకర్ పెండ్యాల శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్లో కరువైన వసతులు సంచరిస్తున్న పశువులు



**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 08(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా అశోక్నగర్ ప్రాంతంలోని రైతు బజార్లో వసతులు కరువైన అధికారులు పట్టించుకోవడం లేదు, రైతు బజార్లో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు, మార్కెట్ కు వచ్చే వాహనాల కోసం పార్కింగ్ సౌకర్యం లేక ఎక్కడ పడితే అక్కడే వాహనాలు నిలపడం వలన మార్కెట్ కు వచ్చే వారు, కూరగాయలు అమ్మేవారు ఇబ్బందులు పడుతు న్నారు. అంగడిలో పశువులు సంచరిస్తున్నాయి. రైతుబజార్ నిత్యం పశువులు, మేకలతో కళకళలాడుతోంది. కూరగాయలను కొనేందుకు వెళ్లే వినియోగదారులకు ఇవి స్పీడ్ బ్రేకర్లుగా మారాయి. రైతు బజారు పూర్తిగా గాలికొదిలేయగా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరమని స్థానికులు అంటున్నారు. అధికారులు స్పందించి వాటిని తరలించాలని, , కనీస సౌకర్యాలు కల్పించాలని స్థానికలు కోరుతున్నారు.



## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో హరితహారం కార్యక్రమం...



**హుజురాబాద్, ఆగస్టు08(పిసి డబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో హరిత హారం కార్యక్రమంలో చెట్లు నాటడం జరిగింది ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మనం చెట్ల ద్వారా ఆక్సిజన్ అందడం మరియు చెట్ల కింద కూర్చుని సేద తీర్చుకోవడం చెట్ల ద్వారా ప్రజలకు చాలా ఉపయోగాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఇంటి ముందు చెట్లను పెట్టడం యావత్ ప్రజలు అందరూ వినియోగించాలని ఈ కార్యక్రమంలో డాక్టర్, కృష్ణ ప్రసాద్, డి సి హెచ్ ఎస్, కరీంనగర్ జిల్లా డాక్టర్, రాజేందర్ రెడ్డి, మెడికల్ సూపర్డెంట్ హుజరాబాద్, సుధాకర్ రావు, ఆర్ ఎం ఓ మరియు నజముల్లా ఖాన్, (అడ్మిట్ స్టేట్యు ఆఫీసర్ ), ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేపట్టాలి
- సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు అభినందనీయం
- రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలి
- విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి



**ఖమ్మం, ఆగస్టు 8 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించి, అమలు చేయాలని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పు వెల్లడించి దేశంలోని అన్ని రాష్ట్రాలు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జనాభా దామాషా ప్రకారం అమలు చేయాలని, ఆ అధికారం రాష్ట్రాలకే ఉందని ఇచ్చిన తీర్పు అభినందనీయమన్నారు. ఎమ్మార్పీఎస్ 7 శాతం రిజర్వేషన్ల కోసమేనా... 30 ఏళ్ల ఉద్యమం చేసింది.? దీని ప్రకారం కేవలం మాదిగలకు 6, 7 శాతం కోసమే ఉద్యమం చేస్తే దానికి అర్థంలేదని, తెలంగాణ మాదిగల చిరకాల డిమాండ్ 12 శాతాన్ని అమలు చేయాలన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరగా ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగలకు విద్య, ఉద్యోగ, ఉపాధిలలో 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. పంజాబ్ రాష్ట్రం వేసిన పిటీషన్ కు అనుకూలంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అన్న మాన్యవార్ కాన్సిరాం ప్రకారం మాదిగలకు సరైన కోట దక్కేందుకు చేసే పోరాటానికి సిద్ధం అవుతున్నామని అందుకు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఈ నెల 11న హైదరాబాదులో జగజ్జీవన్ రామ్ భవనంలో జరిగే “మాదిగ సంఘాల సదస్సును” జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగల రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి వినాయకరావు(ధీరన్), మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మట్టె గురుమూర్తి, సీనియర్ నాయకులు చారీ శ్రీరామ్, మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు నెమలి కిషోర్, సీనియర్ నాయకులు సిద్దార్థ పూలే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్, సీనియర్ నాయకులు వేల్పుల మురళి, మహిళా నాయకురాలు మందా ఉషా, మట్టె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమానికి ఊపిరి పోసింది జగిత్యాల జర్నలిస్టులే


- విలేఖరులను చిన్న చూపు చూడడం తగదు
- వెంటనే ఇండ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణం చేపట్టాలి
- ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి డిమాండ్



**జగిత్యాల, ఆగస్టు 08(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో గత ఆరు రోజులుగా కొనసాగుతున్న జర్నలిస్టుల నిరసన దీక్షకు గురువారం ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి హాజరై దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో చల్ల బడిన ఉద్యమానికి ఊపిరి పోసింది జగిత్యాల జర్నలిస్టులేనని పేర్కొన్నారు. ఆనాడు జగిత్యాల జర్నలిస్టులు – తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రీ జోన్ సమస్య పై అవగాహన సదస్సుతోనే ఉద్యమం ఉవ్వెత్తున లేచిందని సూచించారు. దాని ఫలితంగా పొలిటికల్ జెఎసి ఏర్పాటు, సకల జనుల సమ్మె ఇతరత్రా ఉద్యమాలు జగిత్యాలలో పుట్టి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వాటన్నిటితోనే రాష్ట్ర సాధన సాధ్యం అయిందని వివరించారు. స్వరాష్ట్రంలో పెరిగిన జీతాలు తీసుకుంటున్న ఈ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాలు ఉద్యమ కాలంలో పనిచేసిన జర్నలిస్టులను కూడా గుర్తించక పోవడం బాధాకరం అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్సీలు టి.జీవన్ రెడ్డి, ఎల్.రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్, పాలక వర్గం నిర్ణయించుకొని జగిత్యాల జర్నలిస్టులకు అందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం కూడా ప్రభుత్వం ద్వారా చేపట్టి పూర్తి చేయాలని చుక్క గంగారెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్ట్ సంఘాలన్నీ ఏకమై ఉద్యమాలను మరింత ఉధృతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇండ్ల స్థలాలు – ఇండ్లు ఇచ్చేది ఈ నాయకుల బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు.బుగ్గారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దూడ జీవన్ మాట్లాడుతూ జర్నలిస్టుల దీక్షకు మేము మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఇకముందు చేసే ఉద్యమాలలో కూడా బాధ్యతగా పాల్గొంటామని హామీ ఇచ్చారు. బుగ్గారం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు చిర్ర సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, నక్క శంకర్,, కళ్లెం నగేష్ తదితరులు చుక్క గంగారెడ్డి వెంట పాల్గొన్నారు.




## కమలాపూర్లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...



**హుజూరాబాద్,ఆగస్టు08(పిసిడబ్ల్యూ న్యూస్):** కెసిఆర్ ప్రవేశపెట్టిన మహోత్తర పథకం కళ్యాణ లక్ష్మిడిసెంబర్ తొమ్మిది నుంచి జరిగిన పెళ్లిలన్నింటికీ తులం బంగారం ఇవ్వాలి ఆపద వస్తే అన్న అంటే నేనున్నా అంటానుహుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బిడ్డల పెళ్లిల కోసం ఉన్నతంగా ఆలోచించి మహోత్తరమైన కళ్యాణ లక్ష్మి అనే పథకాన్ని తీసుకువచ్చారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలంలో రైతు వేదిక లో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి చెక్కున పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఉపశమనం ఉంటుందని అన్నారు. కెసిఆర్ ఆలోచనతో కల్యాణ లక్ష్మి పథకం యాభై వేలతో మొదలై క్రమేపి డెబ్బై ఐదు వేల నుంచి లక్ష నూట పదహారులు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలలో భాగంగా కళ్యాణ్ లక్ష్మీ పథకం కింద లక్ష నూట పదహారు లతోపాటు తులం బంగారం ఇస్తానని చెప్పారని వెంటనే దానిని లబ్ధిదారులందరికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే డిసెంబర్ తొమ్మిది తర్వాత పెళ్లిళ్లు చేసుకున్న వారందరికీ ఈ పథకం కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. దీంతోపాటు హుజురాబాద్ నియోజకవర్గం లో ఏ కుటుంబానికి కష్టం వచ్చిన అన్నాఅంటే నేనున్నానంటూ ఇలాంటి సమస్యనైనాపరిష్కరించడానికిసిద్ధంగాఉన్నానని హామీ ఇచ్చారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బోనాల జాతర




**ఖమ్మం, ఆగస్టు 8 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రావణమాసం మొదటి గురువారం నాడు ముత్యాలమ్మ బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు . శ్రీ గణేష్ బోనాలనిలయం వద్ద గల శ్రీ వినాయక మందిరం దగ్గర నుండి విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం వారు 108 కళాశాలతో బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో మేళ తాళాలతో నృత్యాలు చేసుకుంటూ గవర్నమెంట్ హాస్పటల్ , జమ్మిబండ , పాకబండ బజార్ మీదుగా ముత్యాలమ్మ గుడికి చేరుకుని బోనాలు మరియు కళాశాలతో పాటు అమ్మవారికి శారీ , జాకెట్ ముక్క , గాజులు , పూలు సమర్పించారు . ఈ శోభాయాత్రలో దాదాపుగా 500 మంది మహిళలు పాల్గొని విజయవంతం చేశారు . దేశంలో హిందూ ధర్మం కోసం హిందూ ఐక్యత కోసం విశ్వహిందూ పరిషత్ పలు విధాలుగా దైవ కార్యక్రమాలు భజనలు , పూజలు చేస్తూ , బోనాల జాతర ద్వారా ధర్మం కోసం చేసే కార్యక్రమం లో ఖమ్మం జిల్లాలో మొట్టమొదట గురువారం ఈ బోనాల జాతరను చేయడం ఆనందకరం ఉందన్నారు . ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ , కార్యదర్శి బొడ్డు కృష్ణ , విభాగ కార్యదర్శి బాలాజీ , కోశాధికారి పసుమర్తి రవి , నగర అధ్యక్షుడు టీవీ రాజు , నగర కార్యదర్శి శ్రీనివాస్ , చాలమల వెంకటేశ్వర్లు , సహ కార్య దర్శి వేంపటి శ్యాం ప్రసాద్ , కూచిపూడి లక్మి నారాయణ , మాతృశక్తి అధ్యక్షురాలు కనగంటి నాగమణి , విశ్వహిందూ పరిషత్ మహిళా కార్య కర్తలు కొల్లా అరుణ , కూచిపూడి భానుమతి , నాగండ్ల నాగమణి , రుద్ర పద్మావతి , సరస్వతి , అనుష , సోనీ , విజయ , నున్న కృష్ణప్రియ , భవాని చౌదరి , వసంత లక్ష్మి , కల్పన , జానకి, ఉమా, ఆమని, విజయ లక్ష్మి , సునీత , అనిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా



**బయ్యారం, ఆగస్టు 8 (పిసిడబ్ల్యూ న్యూస్):**గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘం సి ఐ టి యు ఆధ్వర్యంలో బయ్యారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల తక్కువ వేతనం ఇచ్చి అదనపు పని గంటలు వాడటం జరుగుతుందని ఒక కుటుంబం బతకాలంటే సాక్షాత్ సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, జీవో నెంబర్ 51 ని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ద్వారా వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రతి కార్మికుడికి 10 లక్షల రూపాయలు జీవిత అభిమానం కల్పించాలని, కార్మికుడు చనిపోతే మట్టి ఖర్చుల కింద కనీసం 30 వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ప్రమాదంలో కార్మికులకు 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి ఆందోళనలు చేయక తప్పదని హెచ్చరించారు.అనంతరం ఎంపీడీవో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా లో గ్రామపంచాయతీ కార్మికులు లతీపు,ఏకాంబరం రాంబాబు,శ్రీను,వెంకన్న చంద్రకళ, శివ కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 శనివారం జాతీయ ప్రార్ధన నిరసన దినమును జయప్రదం చేయండి

**● కతోలిక క్రైస్తవ ఎస్సి , బిసి కమిషన్ పిలుపు**



**ఖమ్మం ఆగస్టు 8 (పి సీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** దళిత క్రైస్తవులకు షెడ్యూల్ కులాల (ఎస్సీ) హెూదా కల్పించాలని , భారత రాజ్యాంగము అన్ని మతాలకు సమాన అవకాశాలు కల్పించినది . సిక్కు , జైన , బౌద్ధ మతములు తీసుకున్న దళితులకు షెడ్యూల్ కులాల హెూదా కల్పించారు . 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు పేరా మూడు ప్రకారం దళితులు క్రైస్తవ మతం తీసుకున్న వారికి ఎస్సీ హెూ దా కల్పించలేదు . ఈ వివక్షతను నిరసిస్తూ ఆగస్టు 10 శనివారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ ఆఫీసు ధర్నా చౌక్ నందు కతోలిక ఎస్సీ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ప్రార్ధన మరియు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు . ఆ తర్వాత కలెక్టర్ కు మెమోరా%శీ%డం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు . కావున ఈ కార్యక్రమంలో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా ఎస్సీ , బీసీ, లేటి కమిషన్ల కతోలికా ఉమ్మడి ఖమ్మం ఎస్సీ బీసీ కమిషన్ బిషప్ హౌస్ నాయుడుపేట డైరెక్టర్ పి.శభాష్టియన్ కోరారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం పీట కతోలిక బిషప్ శ్రీశ్రీ సగిలి ప్రకాష్ పాల్గొంటున్నారు . వీరితోపాటు చర్చి ఫాదర్ లు , సిస్టర్లు , క్రైస్తవులు , ఉపదేశలు , సంఘ పెద్దలు తదితరులు పాల్గొంటున్నారు కావున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .

# ఆత్మ గౌరవం, హక్కులు, తమ ప్రాంతాల అభివృద్ధి కోసం ఆదివాసులు నేటికీ పోరాటాలు చేస్తూనే ఉన్నారు: సీతక్క...



**హైదరాబాద్, ఆగస్టు 08(పిసి డబ్ల్యూ న్యూస్):** 5, 6 షెడ్యూల్ , స్పెషల్ స్టేటస్ , ఇతర మార్గాల ద్వారా ప్రత్యేక హక్కుల కల్పించబడ్డా నేటి ఆదివాసుల సమస్యలెన్నో సమాజంలో అభివృద్ధి అనేది అన్ని వైపులా కాకుండా ఒకే వైపు జరుగుతుంది కరోనా టైంలో నేను వెళ్లిన ఆదివాసుల ప్రాంతాలను చూసి కొంత మంది ఆశ్చర్య పడ్డారునా చిన్న తనం పోరాటాలు చేస్తూ పెరిగాను సమస్యలను ఎన్నో అధిగమించి ఈరోజు ఈ స్థాయికి చేరుకున్నానుఉద్యమాల ద్వారా ప్రజలను గౌరవించడం సమస్యల ప్రశ్నించడం నేర్చుకున్నాజీవితంలో అదవే ఆధారంగా బతకడం నేర్చుకున్నాంఆది వాస బిడ్డగా నేను ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరముందిఅటవీ సంపదను వాడుకొని ఎదిగిన వారు ఆ ప్రాంత అభివృద్ధి ముందుకు రారు కార్పొరేట్ కంపెనీలు విలేజ్ లను దత్త తీసుకొని అభివృద్ధి చేసుకోవాలిఅటవీ సంపద మీద ఆదివాసులకు నేటికి హక్కు పోగా, అణచివేత కొనసాగుతుంది అడవులను తగ్గిస్తున్నారని ఆదివాసుల మీద కొంత మంది ఆరోపణలు చేస్తున్నారుఅడవిలోని కొంత సంపద మీద ఆధారపడే గారి మీద ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదుఆదివాసులకు కోరుకునే విధంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందిఅధికారులు, ఆలోచనలు ఆదివాసుల అవసరాల మధ్య తేడాలున్నాయిప్రాంతాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు ఉండాలిపేదరికం నిర్మూలన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందిమేధావులు , ప్రొఫెసర్లు ఆదివాసుల అభివృద్ధి మీద రిపోర్ట్స్ ఇవ్వాలికులాలకు, మతాలకు అతీతంగా మానవత్వంతో ప్రజలు నడుచుకోవాలియూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఈ సెమినార్ లో మేధావులు , ప్రొఫెసర్లు పాల్గొన్నారుఆదివాస బిడ్డగా వెనుకబడిన , పేదరికం లో ఉన్న ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తా ఆదివాస దినోత్సవం రోజు మేధావులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు సెమినార్ పాల్గొనడం సంతోషం అందరూ ప్రభుత్వానికి ఆదివాస ప్రాంతాల అభివృద్ధి కి సంబంధించి సూచనలు ఇవ్వాలి మీరిచ్చే సూచనలను సలహాలను సీ ఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తా

# ఏజెన్సీ మండలాల్లోని వర్కింగ్ జర్నలిస్టుల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలి. టియుడబ్ల్యూజే(ఐజేయు)




**బయ్యారం, ఆగస్టు 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** టియుడబ్ల్యూజే(ఐజేయు) బయ్యారం మండల శాఖ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం యూనియన్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని మధు,జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్,జిల్లా కోశాధికారి గండి సీతారాం, బయ్యారం యూనియన్ నాయకులు కత్తి రమేష్ లు పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కల్పించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని,జర్నలిస్ట్ కుటుంబాలకు ఉచిత విద్యా, వైద్యం, ప్రయాణం కల్పించాలని,జర్నలిస్టుల పై దాడి చేసిన,తిట్టిన,కొట్టిన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) బయ్యారం మండల నాయకులు కత్తి రమేష్, నాగుల్ మీరా,వేమిశెట్టి గిరిబాబు,కపిల్,జిలాని,రామకృష్ణ,విజయ్,క్రాంతి,విజయ్, గార్ల మండల అధ్యక్షులు నేలం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు దువ్వా సతీష్,ఎడ్ల రాజశేఖర్, నరసింహారావు తదితరులు ఉన్నారు.


# తొర్రూరు నుండి బదిలీపై వెళ్తున్న సిఐ, ఎస్ఐలను శాలువాలతో సన్మానించిన ఎస్పీ

**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** తొర్రూరు పట్టణ పోలీస్ స్టేషన్లో మంచికి మారుపేరుగా విధులు నిర్వహించిన సీఐ సంజీవ, ఎస్సై కూచిపూడి జగదీష్లు బదిలీపై వెళ్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొరూర్ పోలీస్ స్టేషన్లో సిఐ గా విధులు నిర్వహించి బదిలీపై ఖమ్మం కమిషన్ రేట్ పరిధిలోని కూసుమంచి కి వెళుతున్న సీఐ సంజీవను తొర్రూర్ ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై కూసుమంచి ఎస్సైగా వెళ్తున్న జగదీష్ ను మహబూబాద్ జిల్లా ఎస్పీ శాలువాలతో సన్మానించి మేముఉంటారనిఅందజేశారు. అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య డి.ఎస్.పి తిరుపతి రావు పాల్గొన్నారు



# తనయుల పట్టింపు లేకనే కన్నతల్లి మృతి వృద్ధురాలి కూతురు ఆవేదన

**● ఆసుపత్రికి వచ్చే క్రమంలో ఆర్టీసీ బస్సులోనే కన్ను మూసిన వృద్ధురాలు**



**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణం ఆర్టీసీ బస్సులో మృతురాలు కన్నుమూసిన సంఘటన అందరిని కలిసి వేసింది. అనారోగ్య సమస్యలతో తొర్రూరు పట్టణంలో చికిత్స తీసుకునేందుకు పెరికేడు గ్రామంలోని రాయపర్తికి ఆటోలో వచ్చి అక్కడి నుండి తొర్రూరుకు ఆర్టీసీ బస్సు ఎక్కి తొర్రూర్ కు వచ్చే క్రమంలో ఆర్టీసీ బస్సులోనే కన్నుమూసిందని అది గమనించిన తోటి ప్రయాణికులు 108 అంబులెన్స్ సమాచారం ఇవ్వగా అంబులెన్స్ తొర్రూర్ బస్టాండ్ కు చేరుకొని మృతి రాలుని పట్టణంలోని సాయి మల్టీ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరిశీలించి ఇక్కడికి రాకముందే మరణించింది అని డాక్టర్లు నిర్ధారించారు. మృతిరాలు కూతురు తెలిపిన వివరాల ప్రకారం మామిండ్ల గౌరమ్మ 70 అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతుందని తెలిపారు. మృతురాలుకు ముగ్గురు తనయులుఉన్నప్పటికీ కూడా ఎవరు పట్టించుకోకపోవడమే ఈ ఘటనకు దారి తీసింది అని మృతురాలి కూతురు అన్నారు. అందరూ ఉన్న అనాధగానే మృతి చెందటం ఎవరికి ఇలాంటి పరిస్థితి రాకూడదని బస్సు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# యతి రాజారావు పార్కులో ట్యాంక్ నిర్మాణాన్ని ఆపాలి



**తొర్రూర్ ప్రతినిధి, ఆగస్టు 8(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక యతి రాజారావు పార్కులో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని నిలిపివేయాలని వాకర్స్ అసోసియేషన్ ,స్థానిక ప్రజలు, క్రీడాకారులు, యువకులు కోరారు. గురువారం కర్ర అశోక్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజు పట్టణ కేంద్రానికి చెందిన ప్రజలు వాకింగ్ చేయడానికి అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని అదేవిధంగా ఈ పార్కులో ప్రభుత్వ మరియు ప్రైవేటు సభలను, దసరాకు సంబంధించిన ఉత్సవాలను,స్టేట్ టోర్నమెంట్స్ లాంటివి నిర్వహించడం జరుగుచున్నది ఇలాంటి పార్కులో మున్సిపల్ శాఖ అధికారులు పాలకవర్గ అమృత్ పథకం కింద వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను చేపట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు పార్కు స్థలం ఒక్కటే ఉన్నది అలాంటి పార్కులో. ఈ నిర్మాణ పనులను వెంటనే ఆపాలని అధికారులను,స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను కోరారు. ఈ నిర్మాణ పనులను ఆపాలని తెలుపుతూ లేని ఎడల పెద్ద ఎత్తున వాకర్స్ అసోసియేషన్,క్రీడాకారులు స్థానిక ప్రజల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని అన్నారు ట్యాంక్ నిర్మాణాన్ని నిలిపివేయాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదు లు మహేష్ రఘురాం రెడ్డి ,హరి ,సంతోష్ ,ప్రవీణ్ , యాకూబ్ రెడ్డి , యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ ప్రతినిధి,ఆగస్టు 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్ లాంటి విష సంస్కృతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.నూతనముగా ఉన్నత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ కళాశాలలో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో ర్యాగింగ్ పై విద్యార్థులు అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఓ ప్రకటన చేశారు.విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాపంస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలన్నారు.ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని.ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు,ఇలాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే కళాశాల యాజమాన్యం తో పాటు అధ్యాపకులు తరచూ కొత్తగా చేరిన విద్యార్థులతో సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించాలి.ఎవరైనా కళాశాలల్లో ర్యాగింగ్ కు పాల్పడుతున్నట్లుగాని, ర్యాగింగ్ గురివుతున్నట్లుగా విద్యార్థులు మౌనంగా ఉండకుండా తక్షణమే డయల్ 100 నంబర్ సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.



# జిల్లా ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలుగా, ఎన్నికోబడ్డ చకిలం స్వప్న శ్రీనివాస్



**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 08 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలుగా, శ్రీమతి చకిలం స్వప్న శ్రీనివాస్ ఎన్నికోబడ్డారు, జిల్లా ఆర్య మహాసభ అధ్యక్షులు శ్రీ కన్న కృష్ణ నియామకపత్రం అందచేశారు, ఇట్టి కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాసు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివనాథుని శ్రీనివాస్, జిల్లా కిరాణా వర్తకసంఘ అధ్యక్షులు ఎలగందుల మునిందర్ పాల్గొన్నారు.

# ప్రజాసేవకై పాటుపడుత: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**చిట్యాల, ఆగస్టు 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని వ్యవసాయ మార్కెట్లో నూతన చైర్పర్సన్ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లా డుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజా ప్రభు త్వంగా ప్రజా సేవకుడిగా పరిపాలన చేయడం జరుగుతుందని అన్నారు నూతన పాలకవర్గం మూడు మండలాలను రైతుల సంక్షేమ అభివృద్ధి కోసం నిజాయితీగా పని చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం గ్రామ యూత్ ఎన్నికలు



**రామడుగు,ఆగస్టు0 8(పీసీడబ్ల్యు న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో వడ్డెర సంఘంలో యూత్ ఎన్నికలు నిర్వహించారు. సంఘం గ్రామ యూత్ అధ్యక్షునిగా మడిగే మల్లేష్ ఉపాధ్యక్షుడిగా. ఓర్సు రాజశేఖర్ ప్రధాన కార్యదర్శులుగా శివరాత్రి మహిపాల్ బత్తిని రవి. కోశాధికారిగా ..బోదాసు రాజేష్. సుర రాజు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథులుగా రాజు. శ్రీనివాస్. నాగేష్ .తిరుపతి. లక్ష్మణ్ విక్రమ్ .జస్వంత్. విజయ్. నరసింహులు కుల యూత్ కమిటీ పాల్గొన్నారు. యూత్ అధ్యక్షులు మడిగె మల్లేశం మాట్లాడుతూ నాకు సహకరించిన అందరికీ వడ్డెర సంఘం యూత్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని దళిత సంఘాల నాయకులు డిపిఓకు వినతి

**రామడుగు,ఆగస్టు 08 (పీసీడబ్ల్యూ న్యూస్):**రామడుగు మండల కేంద్రానికి సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని డిపిఓ కు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా దళిత సంఘాల నాయకులు విలేకరులసమావేశంలోమాట్లాడుతూ సర్పంచ్ వ్యవస్థ ఏర్పడ్డ నుండి ఇప్పటివరకు రామడుగు మండల కేంద్రానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించలేదని దీనితో ఎస్సీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఎస్సీ రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని రామడుగు మండల కేంద్రంతో పాటు గోలి రామయ్య పల్లి దత్తోజుపేట గ్రామాలకు మాత్రమే ఎస్సీ రిజర్వేషన్ కాలేదని ప్రస్తుతం రానున్న సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని మండల కేంద్రంలోని దళిత నాయకులు సంబంధిత డిపిఓ రవీందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జట్టుపల్లి వీరయ్య కలిగేటి ఎల్లయ్య నాగి శ్రీనివాస్ నెమలికొండ ప్రభాకర్ మాదం చంద్రయ్య కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి





**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంస్కృతిక కార్యక్రమాల కొరకు బృందాలను సిద్ధం చేయాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవాపురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు, పారామిటర్స్‌లో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. శాఖల శకటాలు, స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వివిధ శాఖల పథకాలకు సంబంధించి యూనిట్ల గ్రౌండింగ్ పెద్ద ఎత్తున చేసేలా కార్యాచరణ చేయాలని, జాబితా త్వరగా సమర్పించాలని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులు, అతిథులకు ముందస్తుగా ఆహ్వానాలు అందాలని, ఆహ్వాన పత్రికను రూపొందించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, జడ్పీ సీ.ఈ.ఓ వేదలత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కె .నాగపద్మజ, జిల్లా ప్రణాళిక అధికారి బి.సత్యనారాయణ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా?లలితాదేవి, ఎస్సీ కార్పోరేషన్ ఈ.డి బాలరాజు, జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్‌నబీ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి జయపాల్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, హనుమకొండ వారిచే జారిచేయన్కెనది.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలి

**- హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య**

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని అనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పనులు పూర్తయిన వాటిని గుర్తించి ఎం బి లో నమోదు చేయించాలని అన్నారు. పూర్తయిన పనులను ఆప్ కమిటీ, ప్రధానోపాధ్యాయులచే పనులు పూర్తయినట్లు సర్టిఫై చేయించాలని సూచించారు. ఏమైనా పాఠశాలలో పనులు మిగిలి ఉంటే వాటికి త్వరగా అంచనాలు తయారు చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలని అన్నారు. మంజూరైన పనులను త్వరగా ప్రారంభించేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆప్ లో మంజూరైన ఎలక్ట్రిసిటీ, మైనర్ రీ పేర్లు, త్రాగునీరు, టాయిలెట్లు మొదలైన పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని అధికారులను కోరారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలలో కూడా ఉన్నతీకరణ లో భాగంగా చేస్తున్న పెయింటింగ్స్, టాయిలెట్స్, త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ పనులను త్వరగా పూర్తి చేయించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత, డిఆర్డిఏ పిడి నాగ పద్మజ,డీఈవో అబ్దుల్ హై, సి పి ఓ సత్యనారాయణ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.





## వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో నీటి వసతి లేక విద్యార్థులు పడుతున్న అవస్థలు

● నిరుపయోగంగా ఉన్న నీరు లేని కుళాయిలుద ● పాఠశాలకు ఫర హారి గోడ లేక భయాందోళనకు గురవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు







**తొర్రూర్ ప్రతినిధి, ఆగస్టు 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రాథమిక పాఠశాల అంటేనే అందరూ చిన్నారులే ఉంటారు. వారు క్లాస్ రూమ్ లో ఉన్నంతవరకు వారికి రక్షణగా ఉపాధ్యాయులు చూస్తుంటారు. ఈ ప్రాథమికపాఠశాలలో 19 మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయురాలు ఉన్నారు. పాఠశాల విరామ సమయంలో పిల్లలు బయటికి వెళ్లి లోనికి వచ్చేవరకు వేచి చూస్తూ భయభ్రాంతులకు గురి కావాల్సి వస్తుందని ఉపాధ్యాయురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు గల కారణం పాఠశాలకు ఫలహారి గోడ లేకపోవడం అలాగే ఎదురుగా చెత్త చే దారం పిచ్చి మొక్కలతో ఆ ప్రాంతమంతా నిండి ఉన్నదని ఎటునుంచి ఏ విషపురుగులు వస్తాయో భయభ్రాంతులకు గురి కావాల్సింది పాఠశాల ఉపాధ్యాయురాలు శిరీష పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు దృష్టికితీసుకువచ్చింది. గ్రామ కార్యదర్శి చొరవ తీసుకొని పాఠశాల ఎదురుగా ఉన్న పిచ్చి మొక్కలను డోజర్ తో తొలగించే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గతంలో ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు ఏమి పట్టించుకో లేదని అనడానికి నిదర్శనం ఎదురుగా కనిపిస్తుంది. నీటి కుళాయిలు ఉన్నప్పటికీ నీరు లేక నిరుపయోగంగా ఉండటమే కాకుండా విద్యార్థుల భోజన సమయంలో తాగేందుకు నీరు లేక భోజనం చేసిన పల్లా లను శుభ్రం చేసుకునేందుకు పాఠశాల వీధిలో ఉన్న మరో ఇంటి ప్రాంతంలో ఉన్న కులాయి కి వెళ్లి శుభ్రం చేసుకుని రావాల్సి వస్తుందని పేర్కొన్నారు. భోజన సమయంలో విద్యార్థుల పైన వీధి కుక్కలు ఎక్కడ దాడి చేస్తాయో అని భయాందోళనకు గురవుతున్నామని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తొర్రూరు మండల కేంద్రంలోని వెంకటాపూర్ గ్రామ పాఠశాల దుస్థితి ఇలా.

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**హనుమకొండ ప్రతినిధి,ఆగస్టు 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిల్పూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా 58 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 17లక్షల 16 వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందించడమే ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పథకాల విషయంలో అధికారులు, నాయకులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అభివృద్ధి, సంక్షేమం ఆగకూడదనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కేవలం ఒక్క నెల వ్యవధిలోనే 500 మంది లబ్ధిదారులకు దాదాపు 5 కోట్లకు పైగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, అదేవిధంగా 750 మంది లబ్ధిదారులకు 2 కోట్ల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను అందించినట్లు తెలిపారు. ఈ విధంగా పేద ప్రజలకు ఆర్థికంగా చేయూతను అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా 2లక్షల రూపాయలలోపు రైతు రుణ మాఫీ జరుగబోతుందని తెలిపారు. తెలంగాణలో 31 వేల కోట్ల రైతు రుణమాఫీ దేశచరిత్రలోనే రికార్డు అని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రం కూడా ఇంతవరకు ఇన్ని వేల కోట్ల రూపాయలకు రైతుల కోసం కేటాయించ లేదన్నారు. ఇది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అయిందన్నారు. వచ్చే నెలలో ఎకరానికి 7,500 రూపాయల చొప్పున రైతు భరోసా అందిస్తామన్నారు. ప్రభుత్వం ఓవైపు రైతుకు అండగా ఉంటూనే మరోవైపు కారు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలియజేసారు. అందులో భాగంగా ఇప్పటికే ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ల వంటి కార్యక్రమాలను అద్భుతంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు అందించబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రజలందరి భాగస్వామ్యంతో నియోజకవర్గం లోని మండలాలను, గ్రామాల మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు అండగా నిలుద్దాం

● అస్తిత్వ పోరాటాల్లో భాగమవుదాం: చార్వాక

1982 సంవత్సరం ఆగస్టు 9 వ తేదిన జెనివాలో అటవి వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది వివిధ దేశాల స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివాసీల కోసం కూడా ఒక ప్రత్యేకమైన రోజు ఉండాలని ఐక్య రాజ్య సమితిని కమిటీ కోరగా, ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్యరాజ్య సమితి ఆమోదం తెలిపింది. ఈ కమిటీ 1982 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించింది. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం 1994లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ద్వారా ఆమోదించబడి ఆచరణలోకి వచ్చింది. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసీల మానవ హక్కులను రక్షించడం మరియు ప్రోత్సహించడం. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను గుర్తించడం మరియు వారి భాషలు, సంప్రదాయాలు, మరియు జ్ఞానాన్ని గుర్తించడం. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు సవాళ్ళపై అవగాహన కల్పించడం.ఆదివాసీ హక్కుల పటిష్టత ఆదివాసీ హక్కులను పరిరక్షించడానికి చర్యలు చేపట్టాలని నాటినుండి ఐక్యరాజ్యసమితితో పాటుగా వివిధ దేశాలు, ఆయా దేశాల్లోని ప్రజాస్వామిక సంఘాలు, ఆదివాసి సంఘాలు సైతం నాటినుండి ఇప్పటివరకు ఆదివాసీల హక్కుల పరిరక్షణ మరియు వారి సంస్కృతి సాంప్రదాయాలను గుర్తించడం గౌరవించడం కోసం కృషి చేస్తున్నాయి.ఆగస్టు 9 తేదిన అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా విభిన్న దేశాలలో, విభిన్న సంఘాల ద్వారా జరుపుకుంటారు. ఈ కార్యక్రమాలు సాధారణంగా ఆదివాసీల సాంస్కృతిక వైవిధ్యాన్ని, సమస్యలను, హక్కులను ప్రోత్సహించడానికి ఉద్దేశించబడ్డాయి. చాలా దేశాలలో మరియు మన దేశంలో సైతం ప్రభుత్వం కూడా అధికారికంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుతాయి. భారతదేశంలో, వివిధ రాష్ట్రాలు మరియు కేంద్ర ప్రభుత్వాలు ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుతాయి. ఆదివాసీల అభివృద్ధి, వారి హక్కులు, మరియు సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఏ ప్రభుత్వం వచ్చినా అధికారంలో ఉన్న ఆ పార్టీ నాయకులు ఆదివాసుల కోసం ఎంతో చేశామని చెప్తారు. ఇది స్వాతంత్రం వచ్చినప్పటినుండి మనదేశంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న దళిత వాడల నుండి మొదలుకొని ఆదివాసి గూడాల వరకు లంబాడి తండాల వరకు అన్ని రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సైతం కేవలం అంకెల గారడి చెపుతూ అభివృద్ధిని తమ మాటలకే పరిమితం చేస్తూ ఉన్నారు. మనదేశంలో ముఖ్యంగా దండకారణ్యం ప్రాంతం, ప్రధానంగా మధ్య భారతదేశంలో ఉంది, ఇది ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల పరిధిలో ఉంది. ఈ ప్రాంతం సాంప్రదాయికంగా వివిధ ఆదివాసీ గిరిజన తెగలకు నివాసంగా ఉంది. చత్తీస్గడ్ మరియు దండకారణ్య పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలు సంప్రదాయిక జీవన విధానాలను అనుసరిస్తారు. వారి జీవన విధానం కేవలం ప్రకృతిలో మమేకమై ప్రకృతితో కలిసి జీవిస్తున్నారు. వీరికి ప్రకృతిలో దొరికే సాంప్రదాయక ఆహారం మాత్రమే సేకరిస్తూ తమ జీవనం కొనసాగిస్తున్నారు. స్వాతంత్రం వచ్చి వజ్రోత్సవ సంబరాలు ఓవైపు పండుగలా జరుపుకుంటూ మరోవైపు అభివృద్ధికి ఆమడ దూరంలో అడవిలో క్రూర మృగాలతో కలిసి ప్రకృతిలో మమేకమై జీవిస్తున్న ఆదివాసీల అభివృద్ధి జరిగేది ఎప్పుడు?మనదేశంలో ప్రధానంగా మధ్య భారత దేశంలో ఉన్న చత్తీస్ ఘఢ్ మరియు దండకారణ్య ప్రాంతం సహజ సిద్ధంగా ఏర్పడ్డ పలు విలువైన ఖనిజ సంపదలకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ముఖ్యమైన ఖనిజ సంపదలలో బాక్సైట్ ప్రధానం.దీన్ని అల్యూమినియం ఉత్పత్తికి ఉపయోగిస్తారు. చత్తీస్గఢ్‌లో అమరుకాంతక్, మెయిన్‌పాట్, కాంకేర్ ప్రాంతాలలో ఎక్కువగా దొరుకుతుంది.బొగ్గు చత్తీస్గఢ్‌లోని ప్రధాన వనరుల్లో బొగ్గు ఒకటి. బొగ్గు ముఖ్యంగా బిలాస్‌పూర్, కొరియ, రాయ్‌పూర్, రాయ్‌గఢ్, సర్గుజా ప్రాంతాలలో విస్తరించి ఉంది. లోహం( ఐరన్ ఓర్) మన దేశంలోనే అత్యధికంగా ఉన్న లోహ నిలువలు దండకారణ్య ప్రాంతంలో ఉన్నాయి. ఇవి కూడా చత్తీస్గడ్ రాష్ట్రంలోని బస్తర్, మరియు దంతెవాడ ప్రాంతాలు ముఖ్యమైనవి.డోలమైట్ ఒక ముఖ్యమైన ఖనిజం.ఇది ముఖ్యంగా స్టీల్ పరిశ్రమలో ఉపయోగిస్తారు. చత్తీస్గఢ్‌లో రాయ్‌పూర్, బిలాస్‌పూర్ ప్రాంతాలలో ఎక్కువగా లభిస్తుంది.లైమ్ స్టోన్ సిమెంట్ తయారీకి అవసరమైన ముఖ్యమైన ఖనిజం. రాయ్‌పూర్, ధర్మ్‌జయ్‌గఢ్, జాన్జిర్ ప్రాంతాలలో లైమ్ స్టోన్ నిలువలు విస్తారంగా ఉన్నాయి.చత్తీస్గఢ్ రాష్ట్రంలో టిన్ ఉత్పత్తి ప్రధానంగా బస్తర్ ప్రాంతంలోనే జరుగుతుంది. ఇది దేశంలో ఎక్కడ దొరకదు కేవలం బస్తర్ లో మాత్రమే దొరికే అత్యంత విలువైన ఖనిజం.గ్రానైట్ దండకారణ్య ప్రాంతంలో విస్తరించి ఉంది. గ్రానైట్ ను ఎక్కువగా నిర్మాణరంగంలో ఉపయోగిస్తారు.సిలికా ఇది సాండ్ తయారీలో ఉపయోగించే ప్రధానమైన ఖనిజం. ఇది బిలాస్‌పూర్ మరియు ధర్మ్‌జయ్‌గఢ్ ప్రాంతాల్లో ఎక్కువగా లభిస్తుంది. ఇంతటి విలువైన ఖనిజ సంపదలు చత్తీస్‌గఢ్ మరియు దండకారణ్య ప్రాంతాల ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి కానీ ఇక్కడ మల్టీ నేషనల్ కంపెనీలు మరియు ఈ దేశ గుత్త పెట్టుబడిదారులు ఇక్కడ పెద్ద మొత్తంలో ప్రభుత్వంతో MOU (memorandum of understanding)లు కుదుర్చుకొని ప్రభుత్వం నుండి ఉచితంగా భూములను,నీటిని అన్ని రకాల వనరులను పొందుతూ ప్రకృతి వనరులను ధ్వంసం చేసి కోట్లాది రూపాయలను దోచుకుంటూ బహిరంగంగానే దేశ సంపదను లూటీ చేస్తున్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ సంపదను దోచుకుపోతున్న వారిని అడ్డుకుంటున్న ఆదివాసులను,స్థానిక ప్రజలను ప్రభుత్వం పెద్ద ఎత్తున వారి పైన విప్లవకారుల పేరుతో, మావోయిస్టుల పేరుతో మిలటరీ మరియు పోలీసు యాక్షన్లు చేస్తూ పెద్ద ఎత్తున విధ్వంసానికి గురి చేస్తోంది. దీని కొనసాగింపే ప్రస్తుతం సేవ్ బస్తర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ కగార్ (అంతిమ యుద్ధం).**ఆపరేషన్ కాగార్ పేరుతో జరుగుతున్నది ఏమిటి ?...** ఆపరేషన్ కగార్ అనేది కేంద్ర రిజర్వు పోలీసు దళం (CRPF) చేపట్టిన ఒక కీలక సైనిక ఆపరేషన్.ఈ ఆపరేషన్ ప్రధానంగా మావోయిస్టు (మావోయిస్టు) ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతుంది, ముఖ్యంగా భారతదేశంలోని దండకారణ్యం ప్రాంతంలో జరుగుతోంది.ఆపరేషన్ కగార్ ఉద్దేశ్యం ప్రభుత్వ మాటల్లో మావోయిస్టు తిరుగుబాటుదారుల కార్యకలాపాలను అరికట్టడం. దండకారణ్యం ప్రాంతాల్లో పనిచేస్తున్న మావోయిస్టు గ్రూపులను అరెస్టు చేయడం లేదా నిర్వీర్యం చేయడం.గ్రామీణ ప్రాంత ప్రజలను మావోయిస్టు కార్యకలాపాల నుండి రక్షించడం.ఈ ప్రాంతాల్లో ప్రభుత్వ ప్రాధాన్యత మరియు నియంత్రణను స్థాపించడం.వాస్తవానికి అక్కడ జరుగుతున్నది మానవ హక్కులు సంఘాలు మరియు ప్రజాస్వామిక సంఘాల చెబుతున్న వాస్తవ పరిశీలన మాత్రం జనవరి 2024 నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ ఇప్పటికే 30కి పైగా ఎన్కౌంటర్లలో 130 మందిని హత్య చేశారు. ఇందులో సగం కన్నా ఎక్కువ ఆదివాసులే అని హక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు ప్రకటించాయి. ఇంత జరిగినప్పటికీ ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ ఆపకుండానే నిర్బంధాన్ని కొనసాగిస్తున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్థానిక ఆదివాసీలకు అవసరమైన కనీస అవసరాలు అయినా తినడానికి తిండి,ఉండడానికి ఇల్లు, చదువుకోవడానికి బడి, రోగం వస్తే ఆసుపత్రి వంటి మౌలిక సదుపాయాలతో పాటు వారి అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తూ నిజమైన ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తే వారిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ అన్ని రంగాల్లో వారికి అన్ని రకాల చేయూతనందించాలి. అందుకోసం అవసరమైతే మావోయిస్టులతో చర్చలు జరిపి ఆదివాసుల అభివృద్ధికి కృషి చేయాలి కానీ మావోయిస్టుల బూచి చూపుతూ ఆదివాసీలను మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసీలను స్థానిక ప్రజలను చంపే హక్కు ప్రభుత్వాలకు మిలటరీ బలగాలకు పోలీసు బలగాలకు లేదు. అంతర్జాతీయ జెనీవా ఒప్పందం ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాలో స్థానిక ప్రజా ప్రతినిధి మరియు స్థానిక ప్రజల అనుమతి లేకుండా ప్రభుత్వ అధికారి కానీ పోలీసు అధికారులు కానీ మిలిటరీ అధికారులు కానీ ఆ ప్రాంతంలోకి ప్రవేశించకూడదు కానీ నేడు దండకారణ్యంలో వందలాది మిలటరీ క్యాంపులు, బేస్ క్యాంపులు వేలాది మిలటరీ బలగాలు వారికి తోడు (DRG) డిస్టిక్ రిజర్వ్ గార్డు పేరుతో స్థానిక ఆదివాసీల తో ఏర్పాటు చేసిన బలగాలు పెద్ద ఎత్తున ఆదివాసీల ప్రాథమిక హక్కులో భాగమైన జీవించే హక్కును సైతం హరించి వేస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో సైతం రెండు జాతుల మధ్య వైరాన్ని పెంచి ఒక వర్గం పైన ఇంకో వర్గాన్ని రెచ్చగొట్టి జరిగిన విధ్వంసం అందులో భాగంగానే మహిళలను వివస్త్రగా మార్చి గ్రామస్తులందరూ నగ్నంగా ఊరేగించిన సంఘటనలు ఈ దేశ ప్రజలు ఇంకా మర్చిపోలేదు. దేశవ్యాప్తంగా ఆదివాసీలు జరుగుతున్న అస్తిత్వ పోరాటాలకు రాజకీయాలకు, బావ సారూప్యతలకు అతీతంగా అండగా నిలబడదాం. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న కోయ,గోండు, చెంచులు, గుత్తి కోయ మరియు ఇతర ఆదివాసి తెగల అభివృద్ధికి అండగా నిలుద్దాం. వారి అస్తిత్వ పోరాటాలలో భాగమవుదాం.

**జై ఆదివాసి !జై జై ఆదివాసి!!**

**నేషనల్ కోఆర్డినేటర్, చార్వాక సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (SSF) కో కన్వీనర్, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక(9347284111)**

